# సాయంత్రమైనా..

- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరిన ఓటర్లు
- ఉత్సాహంగా ఓటేసిన యువతీ యువకులు
- అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


పెద్దపొర్ల పోలింగ్ కేంద్రం వద్ద సాయంత్రం 5 గంటల తర్వాత ..

ఊట్కూర్/ మక్తల్ టౌన్, నవంబర్ 30 : మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గవరకు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా ఊట్కూర్ మండలం పెద్ద జట్రం, నిడుగుర్తి, పెద్దపొర్ల, ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రం లోని 207, 208 పోలింగ్ కేంద్రాలు, నర్వ మండలంలోని పాతర్‌చేడు, పెద్దకడ్మూర్, లంకాల, మాగనూర్ మం డలం లోని వడ్వాట్ గ్రామాల్లో రాత్రి 7 గంటలు దాటినా పోలింగ్ కొనసాగింది. గ్రామాల్లో చలి తీవ్రత అధికంగా ఉండటంతో ఉదయం 9 గంటల వరకు పోలింగ్ మంద కొడిగా సాగింది. ఆ తర్వాత ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరారు. నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు 9. 67 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియో గించుకున్నారు. 11 గంటల వరకు 24.56 శాతం, సాయంత్రం 5 వరకు 69.21 శాతం మంది ఓటర్లు ఓటు హక్కు విని యోగించు కున్నారు. పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని కేంద్రాల వద్ద అధి కారులు మౌలిక వసతులను కల్పించారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సంద ర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. వృద్ధులు, విక లాంగులు ప్రత్యేక వీల్ చైర్‌ల సహాయంతో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును విని యోగించుకు న్నారు. కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువతీ, యువకులు ఉత్సాహంగా ఓటు వేశారు. ఊట్కూర్, మొగ్దుంపూర్, పులిమామిడి, బిజ్వారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పోలీస్ అబ్జర్వర్ డీఐజీ ధ్రువ్ పరిశీలించారు.


వీల్ చైర్‌లో ఓటు వేయడానికి వస్తున్న వృద్ధురాలు

### నర్వలో 78 శాతం

నర్వ, నవంబర్ 30: మండలంలో 78 శాతం పోలింగ్ నామోదైనట్లు తాసీల్దార్ మల్లారెడ్డి తెలిపారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

మాగనూరు నవంబర్ 30 మక్తల్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నదని ఎన్నికల అధి కారి, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తెలి పారు. గురువారం అదనపు కలెక్టర్ మండ లంలోని 64, 65, 66, 67 మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ ప్రక్రియ తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా ఓటింగ్ ప్రక్రియ నిర్వ హించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.

### కృష్ణలో..

కృష్ణ, నవంబర్ 30 : మండ లంలో 29 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం మందకొడిగా ప్రారంభమై మధ్యాహ్నం సమయానికి పుంజుకుంది. మండలంలోని ఓటర్లు 21,968 ఉండగా సాయంత్రం వరకు మొత్తం 15, 418 మంది ఓటు హక్కు వినియోగించకున్నారు.

### ఆత్మకూరులో 79.4 శాతం

ఆత్మకూరు, నవంబర్ 30: మండలం 79.4 శాతం ఓటింగ్ నమోదయ్యిందని అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కొన్ని పోలిం గ్‌బూత్‌లలో మందకొడిగా సాగింది. మధ్యా హ్నం 3 గంటల వరకు మండలం వ్యాప్తంగా 58శాతం పోలింగ్ నమోదయ్యింది. సాయంత్రం 5 గంటలు దాటినా జూరాల గ్రామం 199, 190, మేడెపల్లి 206, దేవరపల్లి 205, ఆత్మకూరు జూనియర్ కళాశాలలోని 207, 208 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులుదీరారు. 207 పోలింగ్ బూత్‌లో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది. బీఆ ర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల పోలింగ్‌బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షిం చారు. సీఐ కే.ఎస్. రత్నం, ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 30: మండలంలోని మొత్తం 26 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ పశ్రాంతంగా జరిగింది. మున్సిపాల్ చైర్‌పర్సన్ మం గమ్మ అమరచింత పోలింగ్ కేంద్రంలో ఓటు వేయగా, ఎంపీపీ మాలతీ ఈర్లదిన్నె పోలింగ్ బూత్‌లో ఓటు వేయగా, అమరచింత జడ్పీటీసీ సరోజ మండలంలోని పాంరెడ్డిపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు వేయగా హైదార్‌బాద్ రెంజ్ ఐజీ రమేశ్‌రెడ్డి సొంత గ్రామం మాస్తీపూర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందిన పయువతీ, యువకులు ఉత్సాహంగా ఓటు వేసి సంతోషం వ్యక్తం చేశారు.


మాగనూరు మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్


మొదటి సారి ఓటు వేసిన యువతీ, యువకులు


ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న వృద్ధులు


పెద్దజట్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న పోలీస్ అబ్జర్వర్ ధ్రువ్


ఓటు వేయడానికి వీల్‌చైర్‌పై వస్తున్న దివ్యాంగురాలు


పెద్దపొర్లలో 5 గంటల తర్వాత గేటు బైట వేచి ఉన్న ఓటర్లు


ఆత్మకూరు :సాయంత్రం 5గంటలకు బారులుదీరిన ఓటర్లు


మాగనూరు: వడ్వాట్ గ్రామంలో 5:30 తర్వాత బారులు దీరిన ఓటర్లు


కృష్ణ మండలంలో..


మక్తల్‌లో..